PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 02-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 122 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



● 26 వేల మార్క్ దాటిన నిఫ్టీ ● వరుసగా పదో ఏడాది లాభాలను అందించిన నిఫ్టీ ● ఐటీ మినహా అన్ని రంగాల్లో కొనుగోళ్ల సందడి ● ఆకట్టుకున్న మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు

## రైలు ప్రయాణికులకు బంపర్ ఆఫర్



● అన్‌రిజర్వుడు టికెట్లపై 3% డిస్కౌంట్! ● డిజిటల్ పేమెంట్ ద్వారా టికెట్లు బుకింగ్‌పై 3 శాతం డిస్కౌంట్

రైల్‌వన్ యాప్ ద్వారా టికెట్టు కొనుగోలు చేస్తున్న వారికి రైల్వేశాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. డిజిటల్ పేమెంట్ మోడల్‌లో రైల్‌వన్ యాప్ ద్వారా అన్‌రిజర్వుడు టికెట్లను కొనుగోలు చేస్తే 3శాతం డిస్కౌంట్ అందించనున్నట్లు తెలిపింది.

## తిరుమలలో వైభవంగా చక్రస్నాన మహోత్సవం

● మార్మోగిన గోవింద నామస్మరణ ● మూలవిరాట్టుకు ప్రాతఃకాల కైంకర్యాల తర్వాత సుదర్శన చక్రస్నానం ● సుదర్శన చక్రానికి సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకం



తిరుమలలో వైకుంఠ ద్వాదశి పర్వదినాని పురస్కరించుకొని చక్రస్నాన మహోత్సవాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించింది. తెల్లవారుజామున శ్రీవారి మూలవిరాట్టుకు ప్రాతఃకాల కైంకర్యాలు ముగిసిన అనంతరం గర్భాలయం నుంచి శ్రీవారి సుదర్శన చక్రాన్ని అర్చకులు ఆలయం వెలుపలకు తీసుకొచ్చారు. పల్లకిలో మాడవీధిలో ఊరేగింపుగా పుష్కరిణికి తీసుకెళ్లారు. వరాహస్వామి ఆలయ ప్రాంగణంలో సుదర్శన చక్రానికి సుగంధపరిమళ ద్రవ్యాలతో అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛరణల మధ్య శుభముహూర్తంలో పుష్కరిణిలో చక్రాన్ని మూడుసార్లు ముంచడంతో ద్వాదశి చక్రస్నాన ఉత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులు, టీటీడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 2026లోనైనా మంచి పాలన అందించండి

● 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేసుకోండి ● ఎంఎన్ఆర్ఈజీపీ, ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ లు కేవలం ఉదాహరణలే ● కోట్లాది పేదల జీవనాధారానికి దెబ్బతీసే అధికారం మీకెక్కడిది ● 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం ● కేంద్రంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శనాస్త్రాలు



కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, 2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు.

## సొరంగంలో రెండు లోకో రైళ్లు ఢీ


● 88 మంది కార్మికులకు గాయాలు ● సొరంగంలో ఢీకొన్న కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు

కార్మికులను తీసుకెళ్తున్న రెండు లోకో రైళ్లు సొరంగం లోపల ఢీకొన్న ఘటన ఉత్తరాఖండ్లోని చమోలీ జిల్లాలో జరిగింది. నిర్మాణంలో ఉన్న విష్ణుగఢ్-పిపాల్‌కోటి జలవిద్యుత్ ప్రాజెక్టు లోపల జరిగిన ఆ ప్రమాదంలో 88 మంది కార్మికులు గాయపడ్డారు.



## సరిగ్గా ఆరేళ్ల క్రితం కోవిడ్-19 ఎంట్రీ

● చైనా వూహాన్ నగరంలో మొదటగా కేసులు ● 2020 మార్చి నాటికి ప్రపంచంలో చాలా దేశాల్లో లాక్‌డౌన్



## రూ.3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలే లక్ష్యం: జీహెచ్ఎంసీ కమిషనర్



పరిశుభ్రతలో హైదరాబాద్ మహానగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో పనిచేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు పరిధి విస్తరించిన క్రమంలో 300 వార్డుల నుంచి రోజుకు 9 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు.చెత్త నిర్వహణకు కొత్త డంపింగ్ యార్డుల కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని వివరించారు. గ్రేటర్‌లో పారిశుద్ధ్యం సహా వివిధ అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలపై సమగ్ర వివరాలు వెల్లడించిన ఆర్వీ కర్ణన్.... వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది.. కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నట్టు గుర్తించామన్నారు.

## తెలంగాణ పర్యాటక రంగానికి మహర్దశ

● రూ.22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు ; సుమారు 90,000 ఉద్యోగాల సృష్టి ● పర్యాటకుల భద్రతే ధ్యేయంగా టూరిస్ట్ పోలీస్ అద్భుత సేవలు ● తెలంగాణ టూరిజం పాలసీ 2025-2030 ద్వారా సమగ్ర అభివృద్ధి ● 2025 విజయాలను, 2026 లక్ష్యాలను వెల్లడించిన పర్యాటక శాఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశంలో తెలంగాణ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పర్యాటక శాఖ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. 2025 సంవత్సరంలో పర్యాటక శాఖ సాధించిన ప్రగతిని, 2026 లో సాధించబోయే లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలను ఆ శాఖ అధికారులు వెల్లడించారు.



2లో

## యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

● అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలున్నాయి ● రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు ● యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందుతున్నాయి ● ఈ యాప్‌పై కూడా దుష్ప్రచారం ● మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రబీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.



2లో

## 2025లో మెరిసిన హైదరాబాద్

● ఒకవైపు అందాల భామలు, ఇంకోవైపు భారీ పెట్టుబడులు ● 2025లో హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలు ● ఈవెంట్ నిర్వహించాలన్నా భాగ్యనగరమే కేరాఫ్ అడ్రస్ ● పెట్టుబడులకు క్యూ కట్టిన కంపెనీలు ● ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇక్కడి నుంచే పరికరాలు



2లో

## నేటి నుంచి రోడ్డు భద్రతా మాసోత్సవాలు

● ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులతో రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని హామీ పత్రం ఇవ్వాలి ● ప్రతి పాఠశాల రోడ్ భద్రతా క్లబ్‌లో చేరాలి ● రవాణా శాఖ సూచనలు పాటించండి ● హెల్మెట్ ధరించాలి.. మద్యం తాగి వాహనం నడపరాదు ● రాంగ్ రూట్లో ప్రయాణం వద్దు, అతివేగంతో వాహనం నడపరాదు ● మంత్రి పొన్నం ప్రభాకర్

నేటి నుండి జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. నేటి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. తెలంగాణ రవాణా శాఖ పక్షాన జనవరి 1 నుండి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు. అన్ని జిల్లాలు , మండలాలు , గ్రామాల్లో రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్న.



2లో

## జెలెన్స్కీని చంపేస్తాం



### రష్యా వార్నింగ్!

ప్రపంచమంతా 2026 కొత్త సంవత్సరం వేడుకులకు సిద్ధమవుతుంటే.. రష్యా, ఉక్రెయిన్ సరిహద్దుల్లో మాత్రం మంటలు రేగుతున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి ప్రయత్నించిందనే ఆరోపణల నేపథ్యంలో రష్యా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత భద్రతా మండలి డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# శౌర్య దివాస్ భీమా కోరేగావ్ యుద్ధ విజయోత్సవ శుభాకాంక్షలు

మేకార్తి దినపత్రిక

ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ శౌర్య దివాస్ భీమా కోరేగావ్ యుద్ధ విజయోత్సవ శుభాకాంక్షలు....శిరూరు క్యాంపు హెడ్ క్వార్టర్సును చేరిన బ్రిటిష్ దూత, అక్కడ అధికారిగా ఉన్న లెఫ్టినెంటు కల్నల్ ఫిల్మన్ కు సందేశం అందించాడు. కల్నల్ బార్టన్ పంపిన ఈ సందేశం సారాంశం "2వ బాజీరావు పీష్వా ఆధ్వర్యంలోని సైన్యం పూణాను చుట్టుముట్టి ఉంది., వారిని ఎదుర్కొనేందుకు తగిన సైనిక బలగాలు పంపమని"అప్పటికే తమ వద్ద తీవ్రమైన సైనిక కొరతతో భాధ పడుతున్న ఫిల్మన్



తీవ్ర సంగ్దిద్ధంలో పడ్డాడు.. తక్కువ సంఖ్య అయినా అత్యధిక, అసమాన ధైర్య సాహసాలు గల సేనల అవసరం ఉంది.. అప్పుడే తన మెదడులో ఒక మెరికలాంటి ఆలోచన కలిగింది.. 1779 వద్గావ్ యుద్ధంలో మహాదాజీ షిండే నాయకత్వంలో పీష్వాల తరపున యుద్ధం చేసి, బ్రిటిష్ సైన్యాన్ని చిత్తు చిత్తుగా ఓడించినప్పటికీ కూడా,. పీష్వాల చేత సామాజిక అణిచివేతకు గురవడంతో తిరుగుబాటుగా బ్రిటీష సైన్యంలో చేరిన ప్రాచీన భారత నాగా జాతి వీరులు-మహర్ సైనికులతో ఏర్పాటు చేసిన బొంబాయి ఇనారేటరీ, మొదటి రెజిమెంటు, రెండవ బెటాలియన్ గుర్తుకొచ్చింది.. వెంటనే ఆ బెటాలియన్ అధికారి క్యాప్టెన్ స్టాటన్ కు వర్తమానం పంపారు.. ఆ వర్తమానం అందిన క్యాప్టెన్ స్టాటన్, మహర్ సైనికులకు నాయికత్వం వహిస్తున్న సుబేదార్ శికనాక్ కు విషయం తెలియజేసి సహాయం కోరా అప్పటి నుండీ చనిపోయేదాకా కూడా ప్రతి సంవత్సరం జనవరి 1న బాబాసాహెబ్ తప్పకుండా విజయ స్థూపాన్ని సందర్శించి నివాళులు అర్పించేవారు..జనవరి 01 ని శౌర్య దినోత్సవంగా జరుపుకుని, మన వీరుల గాథలను మన పిల్లలకు వివరిద్దాం.. ఈ కార్యక్రమంలో మాల ఐక్యవేదిక జిల్లా కో కన్వీనర్ మల్యాల రాజ్వీర్. జాతీయ మాలల ఐక్యవేదిక మండల అధ్యక్షులు లక్కం బాబు. టేకుమల్ల బాలయ్య. తోడేటి సుదర్శన్. బరిగెల శేఖర్. దుబాసి నాంపల్లి. పిట్ల బలరాం. మాల కుల బాంధవులు పాల్గొన్నారు

# అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఘనంగా ముత్యం రెడ్డి గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

మేకర్తి దినపత్రిక.
జనవరి.01/2026. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట బాస బాలకిషన్ మండల రిపోర్టర్

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో దుబ్బాక అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గౌరవ శ్రీ చెరుకు ముత్యం రెడ్డి గారి 80వ జయంతి సందరరేగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందరరేగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ ముత్యం రెడ్డి గారు ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన మహానాయకుడని, ముఖ్యంగా దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి నేటి తరం నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం నాయకులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మేర సంయుక్త శ్రీధర్, సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, నేషనల్ వారియర్ అధ్యక్షులు గజబింకర్ అశోక్, మాజీ సర్పంచ్ గుండా శంకర్, మండల ఉపాధ్యక్షులు కోనపురం బాలు యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు



మండల నరసింహులు, కూతురి సుమలత, కూడా వెల్లి డైరెక్టర్ కడవెరుగు నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి, గాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం,భూంపల్లి భీం రావు, పాతూరి ప్రదీప్ రెడ్డి, తిప్పన బోయిన స్వామి, సాదుల స్వామి, దమ్మగోని స్వామి గౌడ్, యోహాన్ ముత్యం రెడ్డి గారి అభిమానులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో నూతన డిసిసి అధ్యక్షురాలికి భారీ సన్మానం

**– సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ పక్షాన జిల్లా బీసీ సెల్ కార్యాలయం ( డాక్టర్ సూర్య వర్మ గారి నివాసం) లో సన్మానము**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 31
సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలంలోని సిద్దిపేటలో డాక్టర్ సూర్య వర్మ గారి నివాసంలో నూతనంగా ఎన్నికైన డిసిసి అధ్యక్షురాలు శ్రీ తూముకుంట అంక్ష రెడ్డి గారికి శాలువా కప్పి గజమాలతో సత్కరించడం జరిగింది తదనంతరం




డిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపుగా పనిచేస్తామని గజ్వేల్ నియోజకవర్గంలో మొన్న జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో మంచి ఫలితాలు వచ్చాయని అలాగే రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ ఎలక్షన్లో ప్రజలలో ఉండి పనిచేసే నాయకులను ఎన్నుకొని టికెట్లు ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని మరియు సిద్దిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీని వీడకుండా వెన్నంటూ ఉండి సేవ చేస్తున్న సీనియర్ లీడర్లకు జనవరిలో మంచి పదవులు వస్తాయని అన్నారు తర్వాత సిద్దిపేటలోని పలు వార్డు సభ్యులు డాక్టర్ సూర్య వర్మ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షురాలు చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు తర్వాత నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, జిల్లా నాయకులు చొప్పదండి చంద్రశేఖర్, జి శ్రీనివాస్,ప్రభాకర్ వర్మ,మార్క సతీష్,మంద పాండు, సర్పంచులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సెలెస్టియల్ హై స్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

మేకార్తి దినపత్రిక, జనవరి 01
సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సెలెస్టియల్ హైస్కూల్లో కరస్పాండెంట్ బుర్ర రాధ కృష? ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 వేడుకల్లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించడం జరిగింది. సుమారు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు భారత దేశంలోని 28 రాష్ట్రాల ప్రజల యొక్క వేషధారణలు వేసి 28 రాష్ట్రాల ప్రజలు తినే సుమారు 150 రకాల ఆహార పదార్థాలను తయారు చేసి 28 ఫుడ్ స్టాళ్లలో ప్రదర్శించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు, పుర ప్రముఖులు వచ్చి వీక్షించి, విద్యార్థులను ప్రశంసలతో ముంచెత్తడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వివిధ పాటలపై విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ సందరరేగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధకృష? ప్రసాద్ మాట్లాడుతూ... భారతదేశ ఉపఖండం విభిన్న మతాలు, విభిన్న భాషలు, సంస్కృతులతో, వేషాధారణలతో కూడిన దేశమని కావున భారతదేశంలో ఉన్న వివిధ రాష్ట్రాలలో వివిధ ఆహార అలవాట్లు కలిగి ఉన్నారని తెలియజేస్తూ, వివిధ రాష్ట్రాల వేషధారణ పట్ల, వారి ఆహార అలవాట్ల పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ఈ ఫుడ్ ఫెస్టివల్ చాలా




ఉపయోగపడుతుందన్నారు. భారతీయులందరము సమైక్యంగా ఉండడానికి ఇటువంటి ఉత్సవాలు, కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధకృష ప్రసాద్, ప్రిన్సిపల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యాభిమానులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ల ప్రారంభానికి భూమి పూజ.

మేకార్తి దినపత్రిక జనవరి 01
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఆకునూరు గ్రామంలో పైపులైన్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి తెలిపారు. గురువారం గ్రామంలోని ఐదవ వార్డు సభ్యుడు జూపల్లి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమానికి సర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గం హాజరై ప్రారంభించారు. అంతకుముందు పోషమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో అన్ని వార్డుల్లో తాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పైపులైన్ లు లేని చోట ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, వార్డు సభ్యులు అందె లక్ష్మి, సూర అనిత, ఎండి. హైమద్, తాటికొండ శేఖర్, భూమని భాస్కర్, గణపురం బాల నర్సమ్మ, గ్రామ పెద్దలు అల్లెపు జనార్దన్, అందే అశోక్, అనుముల సిద్ధారెడ్డి, మంతపురి సత్తయ్య, సూర సంపత్, బరిగె వేణు, అనుముల రాజశేఖర్ రెడ్డి, కర్రె నర్సిరెడ్డి,కడారి రాజు, ఘనపురం అంజయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసి ఎంపీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి.

**– బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**

మేకార్తి దినపత్రిక జనవరి 01:



రాష్ట్రంలో జరగబోయే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఐక్య సంఘం ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లిలో సమావేశం జరిగింది ఈ సమావేశంలో గణేష్ చారి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధన కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేస్తామని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పదవిలో ఉన్నప్పటికీ చట్టసభల్లోకి బీసీ రిజర్వేషన్ల బిల్లు రాకపోవడం దురదృష్టకరమన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరుతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని వెంటనే ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి అత్యధిక బడ్జెట్ కేటాయించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో బీసీ రిజర్వేషన్లను కల్పించాలని అలానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బాచుపల్లి రమేష్, బంగారు మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేడుకలు

మేకార్తి దినపత్రిక జనవరి 01
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల ఇండియా మిషన్ చర్చి కాంపౌండ్ ఆవరణలో దైవ సేవకులు ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించడం జరిగినది. దైవ సేవకులు ప్రభుదాస్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో తీసుకునే సంకల్పాలు కేవలం మొదటి వారానికి పరిమితం కాకుండా, ఏడాది పొడవునా కొనసాగాలి. నిరంతరం నేర్చుకోవాలని తపనతో ప్రతినెల ఒక కొత్త విషయాన్ని లేదా నైపుణ్యాన్ని అలవర్చుకోవాలి. జీవితం అనేది ఒక తెల్లటి కాగితం లాంటిది లాంటిదని, అందులో ఏం రాసుకోవాలో నిర?యించుకోవాల్సింది మనమేనని అన్నారు. పాత బాధలను వదిలేసి, ఆపవిశ్వాసంతో ముందడుగు వేయాలని ప్రజలందరి లక్ష్యాలు నెరవేరి, ఇల్లు సుఖ శాంతులతో విరాజిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమల, సరోజన, మీడియా ప్రతినిధి కర్రోల్ల అన్నమ్మ, కవిత, రజిత, రేచల్, సంఘ పెద్దలు, స్త్రీలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కీర్తిశేషులు గౌరవనీయులు శ్రీ మాజీ మంత్రివర్యులు దుబ్బాక మాజీ శాసనసభ్యులు చెరుకు ముత్యం రెడ్డి గారి 80వ జన్మదిన వేడుకలు .

మేకర్తి దినపత్రిక. 01/01/26.సిద్దిపేట జిల్లా ఇంచార్జ్. పాపని స్వామి



ఈరోజు దుబ్బాక మున్సిపల్ పట్టణంలో నిర్వహించడం దుబ్బాక మండలం మరియు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి గారు ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి గారు కూడవేల్లి రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ ఊషయ్య గారి రాజిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ గారు %జుశ% పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, ఆరేపల్లి గ్రామం సర్పంచ్ శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గడీల జనార్దన్ రెడ్డి గారు,మల్లు గారి రామచంద్ర రెడ్డి, ఆకుల భరత్, శ్రీరామ్ నరేందర్, ఐరేని సాయి తేజ గౌడ్, మున్సిపల్ వార్డ్ ఇన్చార్జిలు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన. టీజేయూ జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి.

మేకార్తి దినపత్రిక జనవరి 01
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



నూతన ఉత్తేజంతో రాబోయే 2026 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ, సిద్దిపేట జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు మరియు జిల్లావాసులందరికీ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయూ) జిల్లా అధ్యక్షులు మరాఠీ క ృష?మూర్తి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, 2025 సంవత్సరం ముగిసిందని, రాబోయే నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, కష్టసుఖాలను పంచుకుంటూ, సామరస్యంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రజలందరికీ శాంతి, సంతోషం, అభివ ృద్ధిని తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మానవ సేవే మాధవ సేవ

మేకార్తి దినపత్రిక జనవరి 1
గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రం లోనీ. ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు తమ మంచి మనసు చాటుకున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని మా స్వచంద సంస్థ వ ృద్ధాశ్రమానికి 15000 రూ విలువైన నిత్యావసర సరుకులు,బియ్యం వితరణ 'చేశారు. విద్యార్థులు గత 10 సంవత్సరాలుగా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా తమ కిడ్డీ బ్యాంకు యొక్క డబ్బును జనవరి 01 న వ ృద్ధాశ్రమానికి వితరణ చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి వ ృద్ధాశ్రమాల అవసరం లేకుండా చేయడం కోసం తమ వంతు క ృషి చేస్తామని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలే కాకుండా సామాజిక సేవ ,సహాయం గురించి అవగాహన కల్పించడానికి కొరకు ఇటువంటి కార్యక్రమాన్ని మా పాఠశాల విద్యార్థుల చేత నిర్వహించడం ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేసినందుకు సంతోషం తెలియజేశారు. మా మా స్వఛేద సంస్థ నిర్వాహకులు సేవారత్న శ్రీ మల్లు గారి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులు సామాజిక సేవ కార్యక్రమాల పట్ల అభిరుని కలిగి వ ృద్ధుల పట్ల సేవ, సహాయం చేయుటలో తమ పాత్రను గొప్పగా నిర్వహించడానికి ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగించాలని , పిల్లల్లో మానసిక స్థైర్యం,సేవ, నిబద్ధత ఉండాలని అది వారు అభివ ృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేపూరి కిషన్, పంతుల వారి పద్మజ ,చాత్రబోయిన దేవరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మ్యాథమాటిక్స్.లో జిల్లా లెవెల్ టాలెంట్ టెస్ట్ బహుమతి.

మేకర్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా అక్బర్పేట భూంపల్లి.మండలం. బాస బాలకిషన్. రిపోర్టర్



అక్బర్ పేట.భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబంలో పుట్టి నా అబ్బారమైన. శ్రీలేఖ కు మ్యాథమెటిక్స్ లో జిల్లాలేవల్ టాలెంట్ టెస్ట్ లో సెకండ్ బహుమతి సాధించడం జరిగింది శ్రీలేక కు.పలువురు.అభినందించడంజరిగింది.

## మొక్కలు నాటిన సర్పంచ్ అనూష స్వామి గౌడ్

మేకార్తి దినపత్రిక జనవరి 01
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందరరేగా గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం బౌధూర్ మంజుల శ్రీకాంత్ పరశురాములు మరియు అంగన్వాడీ టీచర్ భారతి గ్రామ ప్రజలు కిరణ్ శ్రీనివాస్ ఐలేని మహిపాల్ సంతోష్ గ్రామ సిబ్బంది రాజు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక, జనవరి 01
సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందరరేగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్లను జిల్లా సమీక ృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి వాహనదారుల వరకూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపు ఇచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, ఏ ఎంవీఐలు రజనీదేవి, ప ృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి,కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు..

మేకార్తి దినపత్రిక జనవరి 01
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



నాగర్ కర్నూల్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లురవి ని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకత్వం కలిసి నూతన 2026 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర ప్రజలందరూ 2026వ సంవత్సరంలో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు టిడబ్ల్యుజేఎఫ్ వ్యవస్థాపకులు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, బండి విజయకుమార్, పులిపలుపుల ఆనందం, కుడితడి బాపూరావు, వల్లల జగన్, తన్నీరు శ్రీనివాస్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు..

## పోలీసులకు న్యూ ఇయర్ పురస్కారాలు ప్రకటించిన తెలంగాణ సర్కార్

మేకార్తి దినపత్రిక జనవరి 01 ప్రతినిధి




విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 630 మంది పోలీసులకు పతకాలు ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకానికి ఇంటెలిజెన్స్ ఎస్ఐ మహేష్ కుమార్ లఖాని ఎంపిక ఉత్తర్వులు జారీ చేసిన హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆనంద్ నూతన సంవత్సరం సందరరేగా తెలంగాణ ప్రభుత్వం విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 630 మంది పోలీసులకు పతకాలను ప్రకటించింది. ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకానికి ఇంటెలిజెన్స్ విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న మహేష్ కుమార్ లఖాని ఎంపికయ్యారు. ఇందుకు గాను ఆయనకు రూ.5 లక్షల రివార్డు అందజేయనున్నారు. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర పోలీసు అధికారులకు 7 శౌర్య పతకాలు, 53 కఠిన సేవా పతకాలు, 16 మహోన్నత సేవా పతకాలు, 94 ఉత్తమ సేవా పతకాలు, 459 సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ.

మేకార్తి దినపత్రిక జనవరి 01
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని రాజీవ్ ఆరోగ్య శ్రీ కేంద్ర కార్యాలయం లో వైద్య , ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖల విభాగాధిపతులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శిణి డా . క్రిస్టినా జడ్ చోంగ్తూ , కాళోజి నారాయణ రావు హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా . రమేష్ రెడ్డి , TGMSIDC MD ఫణిందర్ రెడ్డి, ఫ్యామిలీ వెలోఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ , ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఉదయ్ కుమార్ , DME డా . నరేంద్ర కుమార్ , డైరెక్టర్ అఫ్ హెల్త్ డా. రవీందర్ నాయక్ , TVVP కమిషనర్ డా . అజయ్ కుమార్ , డైరెక్టర్ డా . బీరప్ప , అదనపు DME డా . వాణి , మహేశ్వరం సూపరింటెండెంట్ డా . నాగేంద్ర కుమార్ , IPM డైరెక్టర్ శివలీల , సిద్ధిపేట మెడికల్ కాలేజీ డైరెక్టర్ విమల థామస్ లు పాల్గోన్నారు .

## అయ్యప్పమహా శోభాయాత్ర



మేకార్తి దినపత్రిక జనవరి 1 గంభీరావుపేట మండల రిపోర్టర్




గంభీరావుపేట మండల కేంద్రంలో పురవీధులలో భక్తుల దర్శనార్థం మై ఊరేగింపుగా అయ్యప్ప సన్నిధానం నుండిప్రధాన కూడలిలోమేళ తబలాలతో అయ్యప్ప భక్తులతో అయ్యప్ప స్మరణతో ఘనంగా మహా శోభాయాత్ర నిర్వహించారు



జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోక్భవన్లో రాష్ట్ర గవర్నర్ జిషుదేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలిసిన కొత్తపల్లి గ్రామస్తులు

మేకార్తి దినపత్రిక జనవరి 1 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామస్తులు మరియు సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ రావు గారిని కలిసి మా గ్రామము మారుమూల గ్రామముకావున మాకు బస్సు సౌకర్యం కల్పించాలని మా ఊరు నుండి రోజు దుబ్బాక సిద్దిపేట వెళ్ళుటకు ప్రజలు మరియు స్కూల్ కు కాలేజీలకు చదవడానికి విద్యార్థిని విద్యార్థులకు మరియు ప్రజలకు బస్సులు లేక చాలా ఇబ్బందిగా ఉందని గతంలో సిద్దిపేట దుబ్బాక డిపో బస్సులు కొత్తపెల్లి మీదుగా కామారెడ్డికి సికింద్రాబాద్ కు వెళ్లేవని ఇప్పుడు రావటం లేదని మీరు తక్షణమే మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీ గారిని కోరడమైనది ఎంపీ రఘునందన్ రావు వెంటనే స్పందించి సిద్దిపేట మరియు దుబ్బాక డిపో డిఎం గారితో చరవాణిలో మాట్లాడడం జరిగింది వెంటనే సిద్దిపేట డిపో డిఎం గారు స్పందించి బస్సులు నడుపుతానని వారు మాట ఇచ్చారు ఇంత తొందరగా మా మాటను కాదనలేక ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు మా సమస్య తీర్చినందుకు వారికి మా గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ మరియు సురేందర్ రెడ్డి చర్ల శ్రీనివాస్ శ్రావణ్ యాదవ్ రంజిత్ రవి జిలస్వామి దేవ గౌడ్ అన్వేష్ యాదవ్ పాల్గొన్నారు

# క్రైస్తవ పాస్టర్లు పాస్టరమ్మలకు నూతన వస్త్రాల బహూకరణ

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**మేకార్తి దినపత్రిక జనవరి 01**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మండిబజార్ నిజాంపూర్ ప్రాంతంలో ఉన్న సెంటెనరి ట్రినిటీ బాప్టిస్ట్ చర్చిలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా నియోజకవర్గానికి చెందిన సుమారు 300 మంది క్రైస్తవ పాస్టర్లు, పాస్టరమ్మలకు రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తమ తల్లిదండ్రులు కీ.శే. వద్దిరాజు నారాయణ%--%వెంకటనరసమ్మల జ్ఞాపకార్థం క్రిస్మస్, నూతన సంవత్సరం సందరరేగా నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవెంక కిరణ్ కుమార్ నిర్వహించారు. అనంతరం పలువురు పాస్టర్లు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవాభావంతో సహకారం అందిస్తున్న రవిచంద్ర సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఆయన దాతృత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులు రెవ. గంధం అరుణ్ జేమ్స్, చైర్మన్ సరిగొమ్ముల దీన్ దయాల్, వైస్ చైర్మన్ ఎమ్మెస్ రాజు పాస్టర్, ఎమ్మెస్ శామ్యూల్, స్థానిక సంఘ కాపరి డా. బి. వినయ్ కుమార్‌తో పాటు పలువురు పాస్టర్లు, చర్చ్ ప్రతినిధులు, రవిచంద్ర యువసేన సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి రంగసముద్రం వరకు రోడ్డు మంజూరు చేయాలి

**మేకార్తి దినపత్రిక జనవరి 01**



భూపాలపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని సేవాలాల్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా పాత గొల్లబుద్దరం నుంచి ఈడిపోయి నూతనంగా గ్రామ పంచాయతీగా ఏర్పడిన లంబాడి తండా (బి) గ్రామ పంచాయతీలో ఉన్న ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి రంగసముద్రం వరకు ఉన్న రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది అని తెలిపారు. రంగసముద్రం వైపున గిరిజన రైతుల వ్యవసాయ భూములు ఉండటంతో వర్షాకాలంలో ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు, మేకలు%--%గొర్రెలు వెళ్లలేని పరిస్థితి నెలకొందని, నడిచే పరిస్థితి కూడా లేకుండా ఉందని వివరించారు. వెంటనే బీటీ రోడ్డు లేదా కనీసం గ్రావెల్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అలాగే తండా గ్రామ పంచాయతీలో సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, ఎస్టీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మంత్రి సమస్యలను పరిశీలించి త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నేతన్నలారా ఆ ధైర్య పడకండి: తెలంగాణ రాష్ట్రపద్మశాలి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్



**మేకార్తి దినపత్రిక జనవరి 01**

చేనేత కార్మికసోదరులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, పద్మశాలి సమాజం మొత్తం వారి వెంట ఉంటుందని రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ నేతన్నలకు భరోసా ఇచ్చారు. నల్గొండ జిల్లా చండూరు పట్టణానికి చెందిన ఒక నేత కార్మికుడు రుణమాఫీ కోసం అప్పు తెచ్చి వడ్డీలు కట్టినా కూడా బ్యాంకర్లు పలు రకాల షరతులు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇక రుణమాఫీ కాదేమోనని ఆందోళన చెంది ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మంగళవారం హుటాహుటిన సంగం సభ్యులతో కలిసి చండూరుకు చేరుకొని సదరు కార్మికుని కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ ఆలస్యమవుతున్న కొద్దీ నేతన్నలు అసహనంతో ఆత్మహత్యల వైపు మొగ్గు చూపున్నారని, ప్రభుత్వం తక్షణమే చేనేతల రుణాలు మాఫీ చేయాలని, ఆ విధంగా బ్యాంకర్లకు ఆదేశాలు ఇవ్వాలని ఈ సందరరేగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల శంకర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడిచర్ల మారుతి, రాష్ట్ర మీడియా విభాగం నాగరాజు, చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం, బొల్ల జనార్ధన్, వర్కాల విజయ్, చెరిపెల్లి రాజు, చెరిపెల్లి నరేష్, రాములు, చెరిపెల్లి బుచ్చయ్య, రాపోలు రవి, వర్కాల నరేందర్, ఏలే సత్తయ్య, గంజి వెంకటేశం, గజం రాజు, చెరిపెల్లి రాఘవేంద్ర, చెరుపల్లి రఘు, దువ్వ తిరుపతయ్య, దుడుకు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏసీబీ దూకుడు.. 2025లో 199 కేసులు నమోదు

**– మొత్తం 273 మంది నిందితులు అరెస్ట్**

**మేకార్తి దినపత్రిక, జనవరి 01 ప్రతినిధి**



157 ట్రాప్ కేసుల్లో 224 మంది అరెస్ట్, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు
15 అక్రమ ఆస్తుల కేసుల్లో రూ. 96.13 కోట్లు వెలికి తీసిన ఏసీబీ 54 ఆకస్మిక తనిఖీలు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు, చెక్ పోస్టులపై దాడులు 115 మందిపై కేసులు పెట్టేందుకు ప్రభుత్వ అనుమతులు 2025లో ట్రాప్ కేసుల్లో రూ. 57.17 లక్షలు స్వాధీనం బాధితులకు రూ. 35.89 లక్షలు తిరిగి చెల్లింపు డిసెంబర్ 3 నుంచి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఐపీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు అవినీతి ఫిర్యాదుల కోసం కోడ్ కంప్లైంట్ సిస్టమ్ ప్రారంభం దూర ప్రాంతాల ప్రజలకు సులభంగా ఫిర్యాదు చేసే అవకాశం లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు కాల్ చేయాలి వాట్సాప్ నెంబర్: 9440446106, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) ద్వారా కూడా ఫిర్యాదు అవకాశం ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం
– ఏసీబీ డీజీ చారు సిన్హా

# యువత క్రీడల్లో రాణించాలి

**– కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుగంటి ప్రసాద్**
**– యువకులకు క్రీడాసామగ్రి పంపిణీ**

**మేకార్తి దినపత్రిక జనవరి 01**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



యువకులు క్రీడా రంగంలో రాణించాలని,క్రీడల ద్వారా నైపుణ్యం పెరగడంతో పాటు ఆరోగ్యం మెరుగు పడుతుందని మున్సిపల్ 7 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సీనియర్ నాయకులు పోతుగంటి ప్రసాద్ అన్నారు. చేర్యాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు లోని మైసమ్మ,రాజీవ్ నగర్ యూత్ యువకులకు తన స్వంత ఖర్చులతో క్రీడాసామగ్రిని గురువారం పంపిణీ చేశారు.ఈ సంధరరేగా ఆయన మాట్లాడుతూ సాంకేతికంగా అధివృద్ధి చెందున్న నేటి సమాజంలో యువకులు చెడు వ్యసనాలు గురి కావద్దని, ఆన్లైన్ గేములు పక్కన పెట్టీ మానసికంగా శారీరకంగా మంచి ఆరోగ్యం ఉండాలంటే క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆడేపు నరేందర్, కాంగ్రెస్ పార్టీ 4 వవార్డు ఇంచార్జ్ అంబాల బుచ్చిరాములు గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు నీలం సన్నీ, పోలోజు ఆంజనేయులు,ఎర్రోళ్ల భాను,పబ్బోజు రమేష్,బండి గణేష్,మనీష్, సందీప్,శీర్ల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయికి దమ్మన్నపేట పాఠశాల విద్యార్థులు

**మే కార్తి దినపత్రిక జనవరి 1 గంభీరావుపేట మండల రిపోర్టర్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మనపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు పొన్నాల నిహారిక అన్నం రుతిక లు జంతు మృతదేహాలను సులువముగా తొలగించేందుకు ఉపయోగపడే ట్రాలి ని రూపొందించారు అలాగే ఇదే పాఠశాలకు చెందిన అల్లే అభిరాం పొన్నాల సాయికుమార్ మహిళ వంట మిత్రల కు ఉపయోగపడే ప్రత్యేక పరికరాలను తయారు చేసి జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో 'విశిష్ట ప్రతిభ కనపరిచారు ఈ ఆవిష్కరణలతో వారు జాతీయ స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఫెయిర్ కు ఎంపికయ్యారు జాతీయ స్థాయిపోటీలకు ఎంపికైన నలుగురు విద్యార్థులు దమ్మనపేట పాఠశాల వారే కావడం గమనార్హమని ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ జనవరి మాసంలో బెంగళూరులో జరగనున్న జాతీయ స్థాయి సైన్ ఎగ్జిబిషన్లో ఈ పరికరాలను ప్రదర్శించనున్నట్లు గైడ్ టీచర్ సంపత్ కుమార్ తెలిపారు గతంలో కూడా దమ్మనపేట పాఠశాల విద్యార్థులు ఎన్నో విన్నూత అవిష్కరణలతో రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డు సాధించారని ఉపాధ్యాయులు గుర్తు చేశారు విద్యార్థుల విజయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వరరావు తో పాటు ఉపాధ్యాయులు బి నారాయణ టి సంపత్ కుమార్ ఎం రాజు జి కొమురయ్య ఎస్ నారాయణ ఏ కవిత జే విజయలక్ష్మి కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు

# జన్మ దిన శుభాకాంక్షలు కామారెడ్డి ఎమ్మెల్యే కె. వి.ఆర్.కి

**మేకర్తి దినపత్రిక. కామారెడ్డి జిల్లా. బీబీ పేట మండల్. రిపోర్టర్ రాజు.**



మీరు రేపటి భవితకు ఆదర్శం రేపటి చేరితకు రూపం పుడమి తల్లికి రుణం తీర్చుకొనుటకు మీసేవ సేవా కార్యక్రమాలు చేపించి. చూపించినావు మహా మనిషిగా నిరూపించినవు . బిజెపి జెండా కామారెడ్డి అడ్డా ఎన్నో ఏండ్ల కలను సహకారం చేసి అన్న మా అన్న కె.వి.ఆర్ వెంకటరమణారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు. దుద్దెడ రాజు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**మేకార్తి దినపత్రిక జనవరి 01 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జె వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు: జిల్లా ఎస్పీ.



**మేకార్తి దినపత్రిక జనవరి 01 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణలను రక్షించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ తెలిపారు.
ఈసందరరేగా రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు.
అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ.. రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అవగాహన,వేగ నియంత్రణ, ట్రాఫిక్ సంకేతాల పాటింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన చౌరస్తాలు, బస్టాండ్‌లు తదితర ప్రజా రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయనున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్పీ తెలిపారు..
ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్, అదనపు ఎస్పీ చంద్రయ్య, లక్ష్మణ్, వంశిధర్, రజిని దేవి , పృథ్వీరాజ్ వర్మ పాల్గొన్నారు.

# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– భీమేశ్వర ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పూజలు**



**మేకార్తి దినపత్రిక, జనవరి 01 వేములవాడ, ప్రతినిధి**

వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయంలో స్వామివారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే దర్శించుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు.ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయ్ ని అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు.

**ఏర్పాట్ల పరిశీలన**

సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలినడకన తిరుగుతూ ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు
పరిశీలనలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొండ గుహలో స్వయంభూ నరసింహుడు

- గీసుకొండ జాతర
ఆధ్యాత్మిక, చారిత్రక విశిష్టత

**మేకార్తి దినపత్రిక జనవరి 01**

గీసుకొండ గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండపై, కొండ గుహలో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర నేటి నుంచి భక్తిశ్రద్ధలతో జరగనుంది. తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు ఈ జాతరకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. స్థానికుల కథనాల ప్రకారం ఈ క్షేత్రానికి సుమారు 800 సంవత్సరాల చరిత్ర ఉంది. కొండ గరరేలో సహజ శిలల మధ్య వెలసిన నరసింహస్వామి ఎంతో మహిమ కలవారని భక్తుల విశ్వాసం. కుటుంబ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఉపాధి కోసం భక్తులు ఇక్కడ మొక్కులు చెల్లించుకుంటారు. ఈ ఆలయ ప్రత్యేకత ఏమిటంటే, కొండ గుహలో స్వామివారి దర్శనం కలగడం. గుహలోకి ప్రవేశించగానే భక్తులకు భక్తి,



పారావర్షం కలిసిన అనుభూతి కలుగుతుంది. అలాగే కొండపై ఉన్న రెండు కోనేరులు కూడా ఈ క్షేత్రానికి ప్రత్యేక ఆకర్షణ. ఏడాది పొడవునా నీరు ఉండే ఈ కోనేరులను భక్తులు పవిత్రంగా భావిస్తారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థాన కమిటీ వారు కొండపైకి వెళ్లేందుకు సౌకర్యవంతమైన మెట్లను ఏర్పాటు చేశారు. దీంతో వ ృద్ధులు, మహిళలు కూడా సులభంగా దర్శనం చేసుకునే వీలుగా మారింది. భక్తులు ఇచ్చే విరాళాల ద్వారానే ఆలయం పలు అభివ ృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. ఇక ఈ క్షేత్రానికి చారిత్రకంగా కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. స్వామి కొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో గతంలో జరిగిన తవ్వకాల సమయంలో మధ్య శిలాయుగం నాటి రాయి పనిముట్లు, పురాతన ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. ఆ కాలంలో మనుషులు ఉపయోగించిన రాయి ఆయుధాలు, పనిముట్లు లభించడంతో, ఈ ప్రాంతంలో వేల సంవత్సరాల క్రితమే మానవ జీవనం సాగిందని తెలుస్తోంది. ఈ ఆనవాళ్లు గీసుకొండ ప్రాంతాన్ని కేవలం ఆధ్యాత్మిక క్షేత్రంగానే కాకుండా, ఒక పురాతన మానవ నివాస ప్రాంతంగా కూడా గుర్తించేందుకు దోహదపడుతున్నాయి. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం, నీటి వనరులు, సహజ గుహలు, రక్షణ కలిగిన కొండ ప్రాంతాలు ఉండటంతో అప్పటి మనుషులు ఇక్కడ నివసించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అందుకే నేటికీ ఈ కొండ ప్రాంతం ఒక ప్రత్యేక శక్తి ఉన్న ప్రాంతంగా భావించబడుతోంది. జాతర సందరరేగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు నిర్వహించనున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆధ్యాత్మికత, చరిత్ర, ప్రక ృతి %--% ఈ మూడు కలిసిన గీసుకొండ శ్రీ లక్ష్మీనరసింహ జాతర భక్తుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. భవిష్యత్తులో ఈ క్షేత్రాన్ని మరింత అభివ ృద్ధి చేసి రాష్ట్ర స్థాయి ఆధ్యాత్మిక%--%పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమ ఇసుక రవాణా మీద అధికారులు నిద్రమత్తు వీడాలి

- క్రింది స్థాయి అధికారులు ప్రోత్సాహంతోనే అక్రమ ఇసుక రవాణా... ఇది ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొని వస్తుంది...
- యూత్ కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు ఏడారి ప్రదీప్

**మేకార్తి దినపత్రిక జనవరి 01**

భద్రాచల పట్టణం యూత్ కాంగ్రెస్ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి కార్యక్రమాల గురించి మరియు సోషల్ మీడియా గురించి విస్త ృతస్థాయి చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్నటువంటి అక్రమ ఇసుక రవాణా గురించి భద్రాచలం నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా మీద ఇటీవలే సోషల్ మీడియా వేదికగా అధికారులకు తెలిపినప్పటికీ అధికారుల నుంచి ఏ విధమైన స్పందన లేకపోగా చర్యలు గాని నేటికీ తీసుకోలేదని, అలాగే క్రింది స్థాయి అధికారులు ఇసుక అక్రమ రవాణా కు సహకరిస్తున్నట్లు ఉంది. అలాగే గత నాలుగైదు రోజులుగా జరుగుతున్నటువంటి ఇసుక అక్రమ రవాణా వీడియోలు ఫోటోలు సైతం సోషల్ మీడియా వేదికగా వస్తూనే ఉన్న రెవెన్యూ అధికారులు ఇటు పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, డయల్ 100 కి చేసిన ఎటువంటి ఫలితం లేదు, అలాగే గత నాలుగైదు రోజులుగా అక్రమ అలాగే దీనికి సహకరిస్తున్న అధికారులు మీద చర్యలు తీసుకునే వరకు పోరాడుతానని తెలిపారు, అక్రమ ఇసుక రవాణా చేసేది ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే వారు



అధికార పార్టీ అయినా సరే వారి మీద చర్యలు తీసుకోవాలని ఇటువంటి వారి వలన ప్రజా ప్రభుత్వానికి ప్రజలలో చెడ్డ పేరు రావడమే కాకుండా పార్టీకి కూడా మరిచిపోలేని మచ్చలాగా తయారవుతుందని, కొందరు స్వార్థపరులు వారి స్వలాభం కొరకు కాంగ్రెస్ పార్టీ పేరు వాడుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని దీనికి కొంత మంది అధికారులు సహకరిస్తున్నారని తెలిపారు. త్వరలో ఈ అక్రమ ఇసుక రవాణా మీద వీడియోలు ఫోటోలు మరియు డ్రోన్ విజువల్స్ ఆధారాలతో అందిస్తామని స్థానిక సబ్ కలెక్టర్ కి మరియు ఏ ఎస్పీ కి ఫిర్యాదు చేసి తద్వారా జిల్లా అధికారులైనటువంటి జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా ఎస్పీ గారికి ఆధారాలతో కూడినటువంటి ఫిర్యాదును ఇచ్చి అక్రమ ఇసుక రావాలని చేసే వారి మీద మరియు వారికి సహకరించే అధికారుల మీద కఠిన చర్యలు తీసుకునేదాకా క ృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్ రాజ్, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, టీపీసీసీ (గాంధీ భవన్) సోషల్ మీడియా భద్రాచలం అసెంబ్లీ కోఆర్డినేటర్ పోడుతూరి ప్రేమ్ సాయి యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి భార్గవ్,శ్యామ్,కిరణ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# పరకాల అభివ ృద్ధి పడకేసింది

- బీజేపీ నేత కాళీ ప్రసాద్ రావు విమర్శలు

**మేకార్తి దినపత్రిక జనవరి 01**

పరకాల పట్టణ కేంద్రంలో అభివ ృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని బీజేపీ రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, అధికార పార్టీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్లక్ష్యమే దీనికి కారణమని ఆరోపించారు. పరకాల మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ



శాఖ ముఖ్య నాయకుల సమావేశం పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరింగి సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందరరేగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, జిల్లా విభజనలో పరకాలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అభివ ృద్ధి లేక ప్రధాన రహదారిపై ఉన్న అనేక దుకాణాలు టు-లెట్ బోర్డులతో దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 100 పడకల ఆసుపత్రి పనులు నత్తనడకనే సాగుతున్నాయని, పాత పోస్టుమార్టం రోడ్డును అభివ ృద్ధి చేస్తామని నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని విమర్శించారు. దామెర చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివ ృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆర్టీసీ కొత్త బస్ డిపో నిర్మాణం, అప్‌గ్రేడేషన్‌కు ?108.20 కోట్ల అనుమతులు వచ్చినా అందులో పరకాల పేరు లేకపోవడం బాధాకరమని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని, అందుకు తగిన కార్యాచరణను చేపడతామని కాళీ ప్రసాద్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోర్ భాయ్ బంజారా ఉనికి ఏమైంది? జాతి ఐక్యతకు పిలుపు

- తెలంగాణ శ్రీనివాస్ నాయక్

**మేకార్తి దినపత్రిక జనవరి 01**

గోర్ భాయ్ బంజారా సమాజం తమ అసలు మతం, నేపథ్యం, చారిత్రక ఉనికిని మరిచిపోతున్నదా? ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన బంజారా సమాజం నేడు భారతదేశానికే పరిమితమవుతున్న పరిస్థితికి కారణాలేమిటని సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ప్రశ్నించారు. గోర్ అనగా సహజసిద్ధంగా అందమైనవారు, జ్ఞానంతో రాజ్యాధికారం సాధించి ఏలినవారిగా చరిత్ర చెబుతుందన్నారు. అలాంటి జాతి నేడు చెట్లపంటి, పుట్లపంటి, బోళ్లపంటి, బొచ్చలపంటి అంటూ విభజింపబడి గ్రామాల అంచుల్లో, అభివ ృద్ధికి దూరంగా మిగిలిపోవడం బాధాకరమన్నారు. ఒకటే భాష, ఒకటే సంస్క ృతి, ఒకటే సంప్రదాయం ఉన్నా "ఐక్యత వంశం సుగానీలు" వంటి చీలికలు ఎవరు స ృష్టించారో జాతి ఆత్మపరిశీలన చేయాలన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి స్థాయి భవిష్యవాణి సంప్రదాయం ఉన్న బంజారా సమాజం నేడు స్వజాతిలోనే అస్ప ృశ్యతకు, భాష మాట్లాడితే చీదరింపులకు గురవడం దురద ృష్టకరమన్నారు. త్రేతాయుగం నుంచి కలియుగం వరకు 'రామ్ రామ్' అంటూ



గౌరవంతో పలకరించే సంప్రదాయం బంజారాలదేనని, 'బెహన్', 'బాయ్' వంటి పదాలు బంజారా మూలాలేనని గుర్తుచేశారు. పుత్లీబాయి, కస్తూరిబాయి, జిజియాబాయి, సావిత్రిబాయి, రమాబాయి వంటి పేర్లు చరిత్రలో వెలిగాయని పేర్కొన్నారు. అసలు గోర్ బంజారా మతం, నేపథ్యం ఏమిటో తెలుసుకుని జాతి విఛిన్నకారులు, ద్రోహులను గుర్తించాలని పిలుపునిచ్చారు. న్యూ జనరేషన్ యువత హంగు ఆరాటాలు పక్కనపెట్టి జాతి ఐక్యత కోసం క ృషి చేయాలని, "శోధించు సాధించు పరిష్కరించు" మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందరరేగా బంజారా జాతిపై విశ్వాసం, ప్రేమను గుర్తించి బంజారా వెలోరే అసోసియేషన్ అధ్యక్షులు వి.ఎన్. నాయక్, జర్నలిస్టు బానోతు వెంకట్ నాయక్, భూక్య శ్రావణ్ కుమార్ తదితరులు తెలంగాణ శ్రీనివాస్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు.

# సతుల స్థానంలో పతులు

- అధిష్ఠానం భార్యది అధికారం భర్తది...
- రిజర్వేషన్ స్థానాలు ఎన్నికలకే పరిమితమా...
- పదవి స్వీకరణ జరిగిన రెండో రోజు నుంచే మొదలు...



**మేకార్తి దినపత్రిక, జనవరి 01 ప్రతినిధి**

గ్రామ పంచాయితీల్లో మహిళ రిజర్వేషన్ వల్ల ఎన్నికైన మహిళల స్థానంలో తమ భర్తలు,కుటుంబ సభ్యుల అధిపత్యం ఇంకా కొనసాగుతున్నట్లు,ప్రమాణ స్వీకరణ చేసిన రెండో రోజు నుంచే మండలంలో చాలా చోట్ల కనిపిస్తుంది.గత స్థానిక ఎన్నికల్లో జరిగిన తంతు మళ్లీ పునరావ ృతం అవుతుందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇటీవల ఎన్నికల్లో మహిళలు గెలిచిన వారిని స్వాతంత్రంగా వ్యవహరించకుండా వారి భర్తలు,కుటుంబ సభ్యులు జోక్యం చేసేకుంటున్నారు.ఆ ఊరు సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ ఎవరు అంటే ఆ మహిళ భర్త,కుటుంబ సభ్యుల పేరు చెప్పుకుంటున్నారు.ప్రభుత్వ సంబంధిచిన కార్యాలయంలో ఆమెకు బదులు వారి భర్తలు,కుటుంబ సభ్యులు వస్తున్నారు,మాట్లాడుతున్నారు అని ప్రజలల్లో చేర్చలు మొదలయ్యాయి.మహిళల పేరు పక్కన భర్త పేరు పెట్టుకుని అనాధికారంగా మార్చుకుంటున్నారు.మహిళా రిజర్వేషన్ వల్ల గెలిచినా,భర్త తానే అధికారంలో ఉంటున్నాడు.మహిళా ఇల్లాలికి రాజకీయాలు,పరిపాలన తెలియకపోవచ్చు.ఇప్పుడు గెలుపొందిన మహిళల్లో చాలామంది విద్యావంతులు ఉన్నారు.అయినా వాళ్లను భర్తలు, కుటుంబ సభ్యులు వంటింటికి పరిమితం చేయించుకుంటున్న స్థితి గ్రామాలలో నెలకొంది అని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.కార్యాలయాల్లో, గెలిచినా అభ్యర్థి ఫోన్ నెంబర్ కి బదులు వారి భర్త,కుటుంబ సభ్యుల నెంబరు ఇస్తున్నారు.దింతో వారికీ ఆ నెంబర్ అధికారిక నెంబర్ అవుతోంది.మండల స్థాయి, గ్రామాల వాట్సాప్ గ్రూపుల్లో వారి నెంబర్ కి బదులు భర్త,కుటుంబ సభ్యుల నెంబర్ ఉంటుంది.గ్రామపంచాయతీ సమావేశాలు జరిగినప్పుడు అందులో ఆయన,కుటుంబ సభ్యులు ఉంటారు.ప్రజాప్రతినిధులు,శాసన సభ్యుల వద్దకు సర్పంచ్ భర్త,కుటుంబ సభ్యులు మాత్రమే వెళ్తారు.ప్రస్తుత కాలంలో ఇలాంటి వ్యవస్థ మారడం ఎంతైనా అవసరం ఉంది.నూతనంగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులు పంచాయతీరాజ్ చట్టం,పరిపాలన పుస్తకం చదువుకొని నిధులు,విధులు అధ్యయనం చేసి సర్వస్వతంత్రంగా వ్యవహరించాలి.సలహాలు తీసుకోవచ్చు, చర్చించవచ్చు,నిర?యం మాత్రం తామే ప్రకటించాలి.అవసరమైన సందరాల్లో అధికారులకు ఆమే ఫోన్ చే?సి మాట్లాడాలి.ప్రకటనలు చేయాలి.గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గానికి ప్రభుత్వం విడుదల చేసిన కారదీపికాను సరైన సమయానికి వారికీ అందేలాచేసి, ప్రభుత్వ కార్యాలయాల్లో వారి భర్తలు,కుటుంబ సభ్యులను లేకుండా చేసి,గెలుపొందిన వారు మాత్రమే ప్రభుత్వ కార్యకలాపాల్లో పలు పంచుకోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రతి ఉదయం కొత్తదే

- ప్రతి కిరణం నేస్తమే
- ప్రతి క్షణం కానుకే
- ప్రతి వెలుగు మనకోసమే,పువ్వులు విరిసే తోటలా


**మేకార్తి దినపత్రిక, జనవరి 01 ప్రతినిధి**



నవ్వులు పూయించి మదిలో
దివ్వెలు కొత్తగా వెలిగించి
దవ్వులు చెరిపే తీరాలి తెరలు పొరలు తొలగించి
అరలు కొరలు సరిచేసి
కరువులేక ఆనందాలు
అరచేతుల్లో నింపే తీరాలి,ఆకులెన్ని రాలిపోయినా
కొత్త చివురు వేస్తుండాలి
దారులెన్ని మూసుకుపోయినా
కొత్త తలుపు తెరిచే తీరాలి నిట్టూర్పుల నిరుత్సాహం
తరిమి కొట్టే క్రమంలో
నమ్మకపు పునాదులు
వమ్ము కావని నిరూపించే తీరాలి కాలానికి సెలవులేదు
కలలకు గడువు లేదు
గడచిన క్షణాలకన్నా మిన్నగా
జీవితం మార్చుకునే తీరాలి,, ఎన్ని ఆటంకాలు ఎదురైనా మన గుండె ధైర్యంతో నిలబడాలి మిత్రమా మన జ్ఞానమే బ్రహ్మ, మన కర్మే విషు?వు,, మన అత్మే పరమేశ్వరుడు మిత్రమా, దేవుడు భూమి మీద బ్రతుకురా అని పంప్పిస్తాడు కానీ ఈ భూమి మీద ఎలా బ్రతకాలి అని మన చేతుల్లోనే ఉంటుంది మిత్రమా మన తలరాత మనమే రాసుకోవాలి మిత్రమా , మీ వొళ్ళాల ప్రశాంత్ గౌడ్

# వైరల్ అవుతున్న కార్టూన్!

**మేకార్తి దినపత్రిక**




కొత్త సంవత్సరం 2026కు స్వాగతం పలుకుతూ సోషల్ మీడియాలో ఒక కార్టూన్ చిత్రం వైరల్ అవుతోంది.ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు అంటూ.. 0 సంక్షేమం అని చూపిస్తూ, 2 లక్షల ఉద్యోగాలేవీ, 6 గ్యారంటీలు ఎక్కడ అనే ప్రశ్నను 2026 ఈ కార్టూన్ వ్యంగ్యంగా లేవనెత్తుతోంది. ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా రూపొందిన ఈ చిత్రం నెటిజన్లలో చర్చకు దారి తీస్తోంది.

# భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ కి రాబోయే మున్సిపల్ ఎన్నికలపై ఇవ్వడం జరిగింది

**– బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు**

**మేకార్తి దినపత్రిక జనవరి 01**



ఆర్మూర్ బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి రాబోయే మున్సిపల్ ఎన్నికల మరియు ఓటర్ల విభజన వార్డ్ ల విభజన సరిగా లేదని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో సరిగ్గా సిద్ధం చేయాలని చనిపోయిన వాళ్ళ పేర్లు మరియు పెళ్లయిన వాళ్లు వేరే ఊర్లకు స్థిర నివాసం చేసుకున్న వాళ్లు వారి ఓట్లను వెంటనే తొలగించాలని కొత్తగా వచ్చే ఓట్లను బిఎల్ఏ కు చెప్పి వెరిఫికేషన్ చేపించాలని కోరడం జరుగుతుంది. కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు. జిల్లా ఉపాధ్యక్షులు పాలెపు రాజు, కార్యదర్శి పోల్కం వేణు, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచేటి గంగాధర్. సీనియర్ నాయకులు ఆకుల శీను, సుంకరి రంగన్న, జాగిర్థర్ శీను, ప్రధాన కార్యదర్శి ఖండేశ్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు బాండ్లపల్లి నర్సారెడ్డి, పోచంపాటి శ్రీను, కార్యదర్శి కుమార్, బాశెట్టి రాజ్ కుమార్, దళిత మోర్చా అధ్యక్షులు శేఖర్, బీజేవైఎం అధ్యక్షులు ఉదయ గౌడ్ బీజేవైఎం అధ్యక్షులు ఉదయ్ గౌడ్, కుక్కునూరు లింగన్న, విజయ్ ఆనంద్, మిరియాల కిరణ్, చిట్టి బాజన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం ఎంపీ కేశినేని శివనాథ్

**– మునగచర్లలో పల్లె పండుగ 2.0 కింద రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**– ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరాం రాజగోపాల్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ హాజరు**

**మేకార్తి దినపత్రిక జనవరి 01**



నందిగామ పల్లెల అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రాధాన్యత ఇచ్చి గ్రామాల్లో మౌలిక వసతులు బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యేలు మ్మెల్యేలు తంగిరాల సౌమ్య,శ్రీరాం రాజగోపాల్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజైనరెగ్స్) నిధులతో నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో సిసి రోడ్లు మెటల్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాల్గొని భూమి పూజ నిర్వహించి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారుఈ సందరరేగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ 2.0 కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు గ్రామాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పన జరుగుతుందని పేర్కొన్నారు ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె అనురాధ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు చేశారు ఈ కార్యక్రమంలో మునగచెర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నరసింహారావు కృషా? మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కంచికచర్ల మార్కెట్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ మండవ కృష? కుమారి నందిగామ నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్య బోసు, నందిగామ రూరల్ మండలం పార్టీ అద్యక్షుడు వీరంకి వీరస్వామి రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జ అజేయ్ ఎన్టీఆర్ జిల్లా సోషల మీడియా కో–ఆర్డినేటర్ చిరుమామిళ్ల కృష?మునగచెర్ల పాల కేంద్రం అధ్యక్షుడు కల్లూరి నాగేశ్వరారావు పాలకేంద్రం డైరెక్టర్ నడికుడితి నాగేశ్వరరావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో శానిటరీ న్యాప్కిన్ అవగాహన సదస్సు..

**మేకార్తి దినపత్రిక జనవరి 01**





కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల లోని ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. శోభారాణి అధ్యక్షత వహించారు. మహిళల ఆరోగ్యం, మాసిక ధర్మ పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "మై ప్యాడ్ %--% మై రైట్" కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, స్వయం సహాయక సంఘాల ద్వారా శానిటరీ న్యాప్కిన్ల తయారీని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎస్.ఎస్.నగర్ వైద్యాధికారి డా. ఆస్మా ఎళీళీతు చక్రంలోని ఫాలిక్యులర్ దశ, ఓవరీయన్ దశలు, హార్మోన్ల పాత్ర, హెచ్‌పీవీ, హెచ్ఐవీ వంటి వ్యాధులు మరియు ప్రజనన ఆరోగ్యంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

# పేదల జీవితాలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని

**మునగచెర్లలో పెన్షన్లు అందించిన ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య) టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ**

**మేకార్తి దినపత్రిక జనవరి 01**



నందిగామ మండలం పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే అత్యంత సంతృప్తికరమైన సంక్షేమ కార్యక్రమం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అని ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య) టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం మునగచెర్ల గ్రామంలో బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరాం రాజగోపాల్ (తాతాయ్య) టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వృద్ధులు వితంతువులు దివ్యాంగులు నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఏమైనా ఇబ్బందులు వున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు ఈ సందరరేగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా వుంటుందన్నారు నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పించన్లు పంపిణీ చేయటం పై రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ టిడిపి జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దిశా నిర్ధేశంలో ప్రతి పెన్షన్ దారుడికి పెన్షన్ అందటంతో వారిలో ఆర్థిక భరోసా పెరిగిందన్నారు ప్రజల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు ఈ కార్యక్రమంలో మునగచెర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నరసింహారావు కృషా? మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కంచికచర్ల మార్కెట్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ మండవ కృష? కుమారి నందిగామ నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్య బోసు నందిగామ రూరల్ మండలం పార్టీ అద్యక్షుడు వీరంకి వీరస్వామి రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జ అజేయ్ ఎన్టీఆర్ జిల్లా సోషల మీడియా కో–ఆర్డినేటర్ చిరుమామిళ్ల కృష?మునగచెర్ల పాల కేంద్రం అధ్యక్షుడు కల్లూరి నాగేశ్వరారావు పాలకేంద్రం డైరెక్టర్ నడికుడితి నాగేశ్వరరావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**మేకార్తి దినపత్రిక,**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉత్తమ సేవా పథకాలను అధికారికంగా ప్రకటించింది.దీనికి గాను ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ ఎస్సై పనిచేస్తున్న గతంలో చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేసిన సంధేవేణి శ్రీనివాస్ కి అవార్డు ప్రకటించినారు.
కంగ్రాట్యులేషన్స్ సార్

# కేంద్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణిచివేసే కుట్ర చేస్తుంది

**– సిపిఐ శతవార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి**

**– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి**

**మేకార్తి దినపత్రిక జనవరి 01**



వాంకిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా దేశంలో జరిగిన ప్రజా ఉద్యమాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాష్ట్రాల డీజీపీలకు ఆదేశించడం,

ప్రజాఉద్యమాల అణచివేతకు సమగ్ర కార్యాచరణ రూపొందించడంలో భాగమే అని స్పష్టమవుతున్నదని, ప్రజల ప్రాథమిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ఉద్యమాలపై అణచివేత చర్యలు తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు. దేశభక్తి ముసుగులో బీజేపీ కార్పొరేట్ వర్గాలకు దేశ సంపదను దోచిపెడుతున్నదని, కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన అరావళి పర్వతాలను ఆదాని మైనింగ్ కంపెనీకి బిజెపి ప్రభుత్వం కట్టబెడుతున్నదని విమర్శించారు. ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ వర్గాలకు దోచి పెడుతున్న బీజేపీ ప్రభుత్వం చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని,ప్రధాని మోడీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు.జనవరి 18న సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొనలని పిలుపునిచ్చారు.జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతోమంది అమరవీరులను అందించిన చరిత్ర సిపిఐదని అన్నారు. దున్ని వాడికి భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధృతం చేస్తూ, లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ, ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కొదురుపాక మహేష్, సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు వర్కాల్ రాకేష్, ఇటాంకర్ తిరుపతి, పిప్పిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.
విప్లవ అభివందనాలతో.....
కోదురుపాక మహేష్ సీపీఐ మండల సహాయ కార్యదర్శి

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ ప్రారంభ




**మేకార్తి దినపత్రిక, జనవరి 01 నిజామాబాద్ : జిల్లా ఇన్చార్జి నాగేష్**

కార్యక్రమం లో ముఖ్య అతిథిగా శ్రీ రాహుల్ కుమార్ సార్ %వీఎ×% గారు మరియు పోలీస్ సి శ్రీ సత్యనారాయణగౌడ్ సార్ విచ్చేసి నారు. ఇట్టి కార్యక్రమలో యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్ లను వి సుదర్శన్, ఆర్. రాజేందర్ లను సన్మానం చేసినారు. రోడ్డు నియమాలు పాటిస్తూ సురక్షితం గా మరియు డ్రైవింగ్ చేస్తున్నపుడు ఏకగ్రాతతో నడపాలని, సెల్ మాట్లాడవద్దని, ఎదుటి వాహనాములను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలనీ %వీఎ×% , పోలీస్ సీఐ తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో డిపో మేనేజర్ సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మేడం, స్టేషన్ మేనేజర్ డిపో సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచులను సన్మానించిన వ్యాపారస్థులు.

**మేకార్తి దినపత్రిక జనవరి 01**



కెరమెరి: ఇటీవల నూతనంగా ఎన్నికైన కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, ఉప సర్పంచ్ వాగ్మరే శ్రీకాంత్ లకు బుధవారం కెరమెరి మండల కేంద్రంలో కిరాణా అసోసియేషన్ మరియు ప్రముఖ వ్యాపారస్థులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన సర్పంచ్, ఉప సర్పంచులను శాలువాలతో సన్మానించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ అన్నివేళలా అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పరస్పర సహాయసహకారాలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్థులు యూసుఫ్, బుపేందర్, రామారావు, ఎల్లప్ప, మధుకర్, జగన్, ఏజాజ్, పయ్యాజ్, ముస్తా, శ్రీనివాస్, శంకర్, గణేష్, రామకృష?, వెంకటస్వామి, సుధాకర్, వికార్, ఫారిద్, నిషార్, తులసి, సునీల్, బాషీర్, మరియు కిరాణా అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

